క్లుప్తంగా

ప్రారంభమైన ఆరాధన ఉత్సవాలు



అయిజ: మండలంలోని ఉత్తనూరులో గోపాల దాసులవారి ఆరాధన ఉత్సవాలు మంగళ వారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించే ఆరాధన ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామినామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

మహానేత లెనిన్



గద్వాల: దోపిడీ, అసమానతలు లేని సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహానేత లెనిన్ అని సీపీఐ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో లెనిన్ 101వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో ప్రభాకర్, అంజి, ప్రవీణ్, నాగన్న, పరుష, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



గట్టు : మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామంలో మంగళవారం గర్భిణులకు భవిష్య భారత్, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. గైనకాలజిస్ట్ వనిత గర్భిణులను పరిశీలించి మందులు అందజే శారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి సరైన పోషకాహారం తీసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో రాగిణి, యశోద, అంగ న్‌వాడీ టీచర్లు ఇందిరమ్మ, సుజాత, విజయమ్మ, ఆశా కార్యకర్త పద్మ, స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధి హాలీంపాషా, గర్భిణులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

మానవపాడు: అప్పుల బాధ భరించలేక పురు గుల మందుతాగి మృతి చెందిన రైతు చంద్రశే ఖర్‌రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. మంగ ళవారం మండల కేంద్రంలోని ఆయన మృతదే హానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



అయిజ: మండలంలోని జడదొడ్డి గ్రామంలో వాల్మీకి మహర్షి దేవాలయ నిర్మాణం కోసం సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు రూ.50 వేలు విరాళం అందజేశారు. మంగళవారం కమిటీ సభ్యులు సంకాపురం గ్రామంలో ఆయన నివాసంలో రాముడిని మర్యాద పూర్వకంగా కలిసి విరాళం ఇవ్వాలని కోరారు. రాముడు రూ. 50 వేల విలువైన చెక్కు అందజేశారు. కార్యక్రమంలో వాల్మీకి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



అయిజ: పట్టణంలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు స్థలం కేటాయించాలని అఖిలపక్షం కమిటీ నాయకులు కోరారు. మంగళవారం మున్సిపా లిటీ కార్యాలయంలో మున్సిపల్ ఇన్‌చార్జి కమి షనర్ రాజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం కమిటీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడారు. స్వాతంత్యం కోసం, భూమి కోసం, భుక్తికో సం, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే, స్వామి వివేకానంద, వడ్డెర ఓబన్న విగ్రహాలు ప్రతిష్ఠించేందుకు మున్సిపల్ అధికారులు అను మతించాలని కోరారు. కార్యక్రమంలో ఆంజ నేయులు, హనుమంతు, మద్దిలేటి, విజయభా స్కర్ రెడ్డి, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అలంపూర్ రూరల్ : సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందుతాయని జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగేంద్రం అన్నారు. అలంపూర్ మండల పరిధిలోని గొందిమల్ల, ఉట్కూర్, శింగవరం–2 గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న నూతన సంక్షేమ పథకాలపై అధికారులు ఇంది రమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపై, అదే విధంగా లబ్ధిదారుల జాబితాను వివరించారు. ప్రజల నుం చి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎం పీడీఓ పద్మవతి, తహసీల్దార్ మంజుల, వ్యవసాయ దికారి నాగర్జున్ రెడ్డి, ఏపీఓ రాజు పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులను మాత్రమే ఎంపిక చేయాలి..

ఎర్రవల్లి: గ్రామ సభల్లో సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి లబ్ధిదారుల ప్రాథమిక జాబి తాను చదివి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని వేముల రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభ నిర్వహణను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇంది రమ్మ ఇళ్ల పథకాల అమలుకు సంబంధించిన అన్ని రికార్డులను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ సభల్లో తీసుకున్న అభ్యంతరాలు, సర్వేలో మిస్ అయిన వారి దరఖాస్తులను స్వీకరించడంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. గ్రామ సభలు ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రధాన వేదికగా ఉంటాయ న్నారు. జాబితాలో పేరు లేకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చునని కలెక్టర్ సూచించారు. కార్యక్రమం లో ఎంపీడీఓ అజార్ మొహినుద్దీన్, ఆర్‌ఐ శ్రీనివా సులు, పంచాయతీ కార్యదర్శి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

కొండేరులో..

గ్రామ సభల్లో సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి నిజమైన అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధి కారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కొండేరులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభ నిర్వహనను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహ సీల్దార్ నరేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఏఈఓ ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలతోనే సమస్యల పరిష్కారం

ఇటిక్యాల : గ్రామ సభలతో సమస్యలు పరిష్కార



గొందిమల్ల గ్రామ సభలో మాట్లాడుతున్న డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం

మవుతాయని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన గ్రామ సభకు ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ నరేందర్, ఏపీఎం కుర్మయ్య, ఆర్‌ఐ భీం సేన్‌రావు, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఈఓ సంధ్య, టీఏ పురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్భాటంగా గ్రామ సభలు

అయిజ: మున్సిపాలిటీలోని 1, 5, 9, 13, 17 వార్డుల్లో వార్డుసభలు, మండంలోని ఈడుగోనిపల్లి, కొత్తపల్లి, వెంకటాపురం, నారోజీ క్యాంప్, సంకాపురం, కుటుకనూరు, కిస్టాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, తహసీ ల్దార్ జ్యోతి, ఎంపీడీఓ వెంకటయ్య, ఎంఏఓ జనార్ద న్, ఎంపీఓ మహేష్, ఆర్‌ఐ మద్దిలేటి, ఏపీఎం అన్నపూర్ణలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే ఇవ్వాలి..

రాజోళి : అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని తుమ్మిళ్ల గ్రామసభలో స్థానికులు డిమాండ్ చేశారు. మంగళవారం తుమ్మిళ్ల, ననసూరు గ్రామంలో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహ సీల్దార్ రామ్మోహన్ అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితాపై వివరణ..

గట్టు : మండల పరిధిలోని మాచర్ల, తుమ్మలచె రువు గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వ హించారు. బస్వాపురం, సల్కాపురం, గొర్లఖాన్‌దొడ్డి, మాచర్ల, మల్లంపల్లి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల సమక్షంలో గ్రామసభలు అధి కారులు నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రప్ప, ఎంపీడీఓ చెన్నయ్య, డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్, వ్యవసాయ అధికారి హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి..

కేటీదొడ్డి: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం గ్రామ సభ్యలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణమోహన్, ఏఓ సాజీద్, ఆర్‌ఐ ఉదయ్‌కుమార్ అధికారులు పాల్గొన్నారు.



తుమ్మలచెరువు గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ చెన్నయ్య



ఇర్కిచేడులో గ్రామసభలో పాల్గొన్న అధికారులు

పథకాలు అందజేసేందుకే సభలు..

అలంపూర్ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సం క్షేమ పథకాలు అందించడానికే వార్డు సభలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ అన్నారు. అలం పూర్ మున్సిపాలిటీలోని 1వ, 2వ, 3వ, 4వ వార్డుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు వార్డుసభలు నిర్వహించారు. మూడో వార్డులో జరిగిన వార్డుసభలో మనోరమ పాల్గొ న్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పుష్పలత, జల యలక్ష్మి, ఇంతియాజ్, కో–ఆప్షన్ సభ్యులు నాగల క్ష్మమ్మ, నోడల్ అధికారి ఈశ్వరయ్య, రామక్రిష్ణ, ఎండీ షేక్షావలి, బాలరాజు తదితరులు ఉన్నారు.

శాంతినగర్‌లో

శాంతినగర్ : వడ్డేపల్లి పుర పరిధిలోని పైపాడు, మండల పరిధిలోని వెంకట్రామనగర్, జక్కిరెడ్డిప ల్లి, జిల్లెడుదిన్నె గ్రామాల్లో మంగళవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. సమావేశాల్లో లబ్ధిదా రుల జాబితా చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీఓ రామకృష్ణ, ఆర్‌ఐ ఆంజనేయులు ఏఈఓ విమల, కార్యదర్శి హరిత, ఎంపీఓ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, కుమార్ పాల్గొన్నారు.

గ్రామసభలతో న్యాయం చేస్తాం

మానవపాడు: మండల పరిధిలోని చెన్నిపాడు, పల్లె పాడు, పెద్దఆముదాలపాడు, పెద్దపోతులపాడు గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహిం చారు. గ్రామాల్లో నిజమైన లబ్ధిదారులను పరిశీలి స్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమ ణరావు, తహసీల్దార్ వామిదాఖాతూన్ అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లిలో..

ఉండవెల్లి : మండల కేంద్రం, బైరాపురం, శేరుపల్లే, ఏ.బూడిదపాడు గ్రామాల్లో గ్రామసభ నిర్వహిం చారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో గ్రామసభ వాడీవేడిగా సాగింది. ప్రభుత్వాలు మారుతున్న పథకాలు రావడం లేదని మహిళలు నిరసన తెలిపారు. అధికారులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎం పీడీఓ తిరుపతన్న, డీటీ వెంకటరమణ, ట్రైనింగ్ ఎస్‌ఐ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మల్దకల్ : మండల పరిధిలోని సద్దలోనిపల్లి , పాల్వాయి, బిజ్వారం, చర్లగార్లపాడు, కుర్తిరావుల చెర్వు, మద్దెలబండ, నీలిపల్లి లో గ్రామసభలు నిర్వహించారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి , తహసీల్దార్ జుబేర్ మొయినుద్దీన్, డీటీ ఝాన్సీరాణి, ఎంపీఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఇటిక్యాలలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



అలంపూర్‌లో వార్డుసభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ



వేముల గ్రామసభలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యం



హార్డ్‌వేర్ షాపులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

కేటీదొడ్డి : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అసి స్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ అన్నారు. మం గళవారం మండల కేంద్రంతో పాటు నందిన్నె గ్రామంలో కిరాణం, మొబైల్, హోటల్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోకూడదన్నారు. వెట్టిచాకిరి చేయిం చడం చట్టరీత్యా నేరమని ఇలాంటి చర్యలకు పాల్ప డిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. బాలకా ర్మికులను గుర్తించినపుడు 1098, 100కి సమా చారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్, కానిస్టే బుల్ వీరన్న, అశోక్, 1098 సిబ్బంది సరాగిని,



మాచర్ల ఉన్నత పాఠశాలలో బడిమానేసిన విద్యార్థులను బడిలో చేర్పించిన అధికారులు

స్వచ్ఛంద సంస్థ విజ్జులత పాల్గొన్నారు.

పిల్లల చేత పనులు చేయిస్తే చర్యలు

గట్టు : ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా మంగళవారం బల్గెర, మాచర్ల గ్రామాల్లో బాలల సంరక్షణ అధికా రులు, పోలీసులు, లేబర్ అధికారులు పర్యటిం చారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి, వారి తల్లి దండ్రులతో మాట్లాడి వారిని మాచర్ల ఉన్నత పాఠ శాలలో చేర్పించారు. బడిఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ విజయ్, బాలల సం రక్షణ అధికారులు పద్మ, నవీన్‌కుమార్, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారి మోహిన్‌పాష, కానిస్టేబుల్ నరేష్, ముంజుల, .ధనలక్ష్మి, సీఆర్‌పీ రమేష్‌గౌడ్, ఎంపీఎఫ్ శృతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు

గద్వాలటౌన్ : ప్రతి క్రీడాకారుడికి క్రీడాస్ఫూర్తి ముఖ్యమని, దీని వల్లే ఉన్నత శిఖరాలకు చేరుకుం టారని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. 22వ వార్డు కాంగ్రెస్ నాయకుడు వంట భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒంటిలపేట ప్రీమియర్ లీగ్ సీజన్– 2 క్రికెట్ పోటీలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన క్రీడాకారు లను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి క్రీడాకారుడు జాతీయస్థాయి పోటీలను లక్ష్యంగా నిర్దేశించుకొని ఆడాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక దృ ఢత్వంతో పాటు, మానసిక ధృడత్వం లభిస్తుంద న్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్, పెదొడ్డి రాముడు, గోవిందు, వీరేష్, కిరణ్, పరుశురా ముడు, చిన్న, ధర్మనాయుడు, నాగేందర్ తది తరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ..

గద్వాల : పేదలకు మెరుగైన వైద్యచికిత్స అందించ టానికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుం దని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో అనారోగ్యంతో బాధ పడుతున్న ధరూరు మండలం పెద్దపాడుకు చెం దిన సందీప్‌కు మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2లక్షల ఎల్ వోసీ కుటుంబ సభ్యులకు అందజేశారు.

కార్డు రాదు.. వైద్యం అందదు !

ఉండవెల్లి: ఆస్పత్రికి వెళ్లాలంటే ఆరోగ్యశ్రీ కార్డు కావాలి. ఆరోగ్యశ్రీ రావాలంటే రేషన్ కార్డు ఉండా లి.. 11 ఏళ్లుగా రేషన్ కార్డు రాక వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆ చిన్నారుల తల్లి దండ్రులు వేడుకుంటున్నారు. మండల కేంద్రానికి చెందిన జానకి రాముడు, మహేశ్వరికి 11 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ముగ్గురు కుమారులు ఘన(10), రఘువరన్(7), కార్తీక్ ఉన్నారు. కొన్నేళ్లుగా పెద్ద కుమారుడు ఘనకు, మూడో కుమా రుడు కార్తీక్‌కు కూడా వెన్నెముక సమస్యతో బాధప డుతున్నారు. ఎక్కడకు వెళ్లిన రేషన్ కార్డు ఉం డాలని చెబుతున్నారు. కానీ 11 ఏళ్లుగా రేషన్ కార్డు లేక పథకాలు అందక అప్పుల్లో కూరుకు పోయామని వారు వాపోతు న్నారు. పలు మార్లు అధికారులు చుట్టూ తిరిగినా పట్టిం చుకోవడం లేదం టున్నారు. ఇద్దరు పిల్లలకు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధి కారులు దయ ఉంచి రేషన్ కార్డు మంజూరు చేయిం చి ఆదుకోవాలని ఆ దంపతులు కోరుతున్నారు.



వెన్నెముక సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



మల్దకల్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలను చేరుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి, ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్ అన్నారు. మం గళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్‌లో హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ఆర్గనైజర్స్ రత్న సింహారెడ్డి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థు లకు స్టడీ మెటీరియల్ ఆమె చేతుల మీదుగా పం పిణీ చేశారు. పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకుడు రత్నసింహారెడ్డి, దేవేందర్‌రె డ్డిలను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానిం చారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

4 క్వింటాళ్ల రేషన్ పట్టివేత

ధరూరు : మండల పరిధిలోని జాంపల్లి గ్రామం లో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా అక్రమంగా నిల్వ చేసిన 4 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు రేవులపల్లి పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై అబ్దుల్ షకూర్ తెలిపారు.

పైరసీ సినిమాలు.. కేసు నమోదు

ఉండవెల్లి: మండలంలోని అలంపూర్ చౌర స్తాలోని జీఎమ్‌ఆర్ డిజిటల్ కేబుల్ ఆధ్వర్యం లో నూతన సినిమాలు పైరసీ చేసి పబ్లిష్ చేస్తున్న ఛానల్, యజమానులపై కాపీరైట్స్ సేఫ్టీ సిస్టమ్స్ మేనేజర్ డైరెక్టర్ చలపతి రాజు బృందం ఆధ్వర్యంలో రైడ్ నిర్వహించి ఫిర్యాదు చేశారు. జీఎమ్‌ఆర్ డిజిటల్ ప్రాతినిధ్యం వహిస్తున్న మురళీధర్ రెడ్డిపై కేసు నమోదు చేసి పరికరాలు జప్తు చేసుకున్నట్లు ఎస్‌ఐ మహేష్ తెలిపారు.

చైతన్యయాత్రకు ఘన స్వాగతం

ఎర్రవల్లి: మండల పరిధిలోని బీచుపల్లిలో మంగ ళవారం ముదిరాజుల ప్రజా చైతన్య యాత్ర చేస్తున్న డాక్టర్ శివ ముదిరాజ్ బృందానికి మం డల ముదిరాజ్‌ల సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏకు మార్చడంతో పాటు రాజకీయ చైతన్యం కల్పిం చి, కార్పొరేషన్‌కు రూ.2కోట్లు కేటాయించాలని కోరుతూ బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో రామాంజనేయులు, సుజాత, నాగరాజు, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలపై అవగాహన ఉండాలి

అలంపూర్ : విద్యార్థులు రోడ్డు భద్రత నిబంధ నలపై అవగాహన కలిగి ఉండాలని ఎంజీపీఎస్ ప్రిన్సిపాల్ దేవనందం అన్నారు. అలంపూర్ చౌరస్తా సమీపంలోని పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద నేషనల్ హైవే ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఆధ్వర్యంలో నేషనల్ రోడ్డు సేఫ్టీలో భాగంగా కమ్యూనిటీ ఎంగేజ్‌మెట్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు నేషనల్ హైవే అథారిటీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ బహుమతులు ప్రదానం చేశారు అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు సైకిళ్లు అందజే శారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం సువార్తమ్మ, పీడీ బీచుపల్లి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు హైవే ఇం జినీర్లు బాలగణేష్, మణికుమార్, కృష్ణ హెచ్‌ఆర్ దుర్గమోహన్, టోల్ మేనేజర్ నరేష్, సేఫ్టీ మేనేజర్ ఆదిత్య, ఐటీ ఇంజినీర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన ..

అయిజ: మండలంలోని వెంకటాపురం స్టేజిలో ఇన్‌చార్జి ఎస్సై శ్రీనివాస్ మంగళవారం ప్రజలకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని కోరారు. అనం తరం సైబర్ నేరాలపై వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

గట్టు : సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న సీపీ ఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు నర్మద కోరారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్మద మాట్లా డుతూ.. ఈనెల 25 నుంచి 28 వరకు సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గడచిన మూడేళ్లలో సీపీఎం పార్టీ ప్రజా సమస్య లపై చేసిన పోరాటం, విజయాలపై చర్చించను న్నట్లు తెలిపారు. ప్రజల మధ్య మతద్వేషాలను రెచ్చగొట్టే మతోన్మాదులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పోరాట చేసే ఐక్య కార్యచరణను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభ లకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు గొర్లఖాన్‌దొడ్డి ఆంజ నేయులు, నారాయణ, శాంతిరాజు, హేమాలీలు స్వామి, తిప్పయ్య, నర్సింహులు, శాంతప్ప, కర్రెప్ప తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

గట్టు : మండల పరిధిలోని సల్కాపురం గ్రామంలో మంగళవారం గద్వాల డీఎస్పీ మొగులయ్య విచారణ నిర్వహించారు. ఇటీవల నమోదు చేసిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుకు సంబంధించి విచారణ చేపట్టారు. ఫిర్యాదు దారులతో పాటు సాక్షులను విచారించారు. అనంతరం గట్టు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కల్గించే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలతో సత్సం బంధాలు కల్గి ఉండాలన్నారు. నేరాల విచారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మల్లేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విచారణ చేస్తున్న డీఎస్పీ మొగులయ్య

ఘనంగా బీమా జాతీయాకరణ దినోత్సవం

గద్వాలన్యూటౌన్: స్థానిక ఎల్‌ఐసీ కార్యాలయంలో మంగళవారం ఐసీఈయూ ఆధ్వర్యంలో బీమా జాతీయాకరణ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. బిజినెస్ డే 20వ తేది 11 పాలసీలు చేయిం చిన ఏజెంట్ భీంపురం నాగేష్‌ని ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ చండీశ్వర్, ఐసీఈయూ గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావులు సత్కరించారు. అనంతరం బంగి రంగారావు మాట్లాడుతూ.. 23 ప్రైవేట్ బీమా సంస్థలు పోటీలో ఉన్నా ఎల్‌ఐసీ 20వ తేదీ ఒక్కరోజు 5,89,686 పాలసీలు విక్రయించిందని, రూ. 1004.74కోట్లు సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ అధికారులు బషీర్, దివాకర్, రాజారెడ్డి, శ్రీనివాస్, పద్మావతి, రంగయ్య, రాఘవేంద్ర, కిషోర్‌కుమార్, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



ఏజెంట్‌ను సన్మానిస్తున్న బంగి రంగారావు